# 2 దినవృత్తాంతములు 3వ అధ్యాయము

1 తరువాత సొలొమోను యెరూషలేములో తన తండ్రియైన దావీదునకు యెహోవా ప్రత్యక్షమైనప్పుడు
మోరీయా పర్వతమందు దావీదు సిద్ధపరచిన స్థలమున యెబూసీయుడైన ఒర్నాను కళ్లమందు దావీదు ఏర్పరచిన
స్థలమున యెహోవాకు ఒక మందిరమును కట్టనారంభించెను. 2 తన యేలుబడిలో నాలుగవ సంవత్సరము
రెండవ నెల రెండవ దినమందు దానికట్టనారంభించెను. 3 దేవుని మందిరమునకు సొలొమోను పునాదులు ఏర్పరచెను;
పూర్వపు కొలల ప్రకారము పొడవు అరువది మూరలు, వెడల్పు ఇరువది మూరలు. 4 మందిరపు ముఖమంటపము
మందిరపు పొడుగును బట్టి యిరువది మూరలు వెడల్పు, నూట ఇరువది మూరలు ఎత్తు; దాని లోపలిభాగమును
ప్రశస్తమైన బంగారముతో అతడు పొదిగించెను. 5 మందిరపు పెద్దగదిని దేవదారు పలకలతో కప్పి వాటిపైన
మేలిమి బంగారమును పొదిగించి పైభాగమున ఖర్జూరపు చెట్లవంటి పనియు గొలుసులవంటి పనియుచెక్కించి 6
ప్రశస్తమైన రత్నములతో దానిని అలంకరించెను. ఆ బంగారము పర్వయీము నుండి వచ్చినది. 7 మందిరపు
దూలములను స్తంభములను దాని గోడలను దాని తలుపులను బంగారముతో పొదిగించి గోడలమీద కెరూబులను
చెక్కించెను. 8 మరియు అతడు పరిశుద్ధ స్థలమొకటి కట్టించెను; దాని పొడవు మందిరపు వెడల్పును బట్టి
యిరువది మూరలు, దాని వెడల్పు ఇరువది మూరలు, వెయ్యిన్ని రెండు వందల మణుగుల మేలిమి బంగారుతో
అతడు దాని పొదిగించెను. 9 మేకుల యెత్తు ఏబది తులముల బంగారు; మీది గదులను బంగారముతో
పొదిగించెను. 10 అతి పరిశుద్ధస్థలమునందు చెక్కడపు పనిగల రెండు కెరూబులను చేయించి వాటిని బంగారుతో
పొదిగించెను. 11 ఆ కెరూబుల రెక్కల పొడవు ఇరువది మూరలు, ఒక్కొక్క రెక్క అయిదు మూరల పొడుగు, 12
అది మందిరపు గోడకు తగులుచుండెను, రెండవది జతగాన్ను కెరూబు రెక్కకు తగులుచుండెను. 13 ఈ ప్రకారము
చాచుకొనిన ఈ కెరూబుల రెక్కలు ఇరువది మూరలు వ్యాపించెను, కెరూబులు పాదములమీద నిలువబడెను,
వాటి ముఖములు మందిరపు లోతట్టు తిరిగియుండెను. 14 అతడు నీలి నూలుతోను ఊదా నూలుతోను ఎఱ్ఱ
నూలుతోను సన్నపు నారనూలుతోను ఒక తెరను చేయించి దానిమీద కెరూబులను కుట్టించెను. 15 ఇదియుగాక
మందిరము ముందర ఉండుటకై ముప్పదియయిదు మూరల యెత్తుగల పీటలను చేయించెను. 16 గర్భాలయమునందు
చేసినట్లు గొలుసు పని చేయించి, స్తంభముల పైభాగమున దాని ఉంచి, నూరు దానిమ్మపండ్లను చేయించి ఆ
గొలుసు పనిమీద తగిలించెను. 17 ఆ రెండు స్తంభములను దేవాలయము ఎదుట కుడితట్టున ఒకటియు ఎడమ
తట్టున ఒకటియు నిలువబెట్టించి, కుడితట్టు దానికి యాకీను అనియు, ఎడమతట్టు దానికి బోయజు అనియు
పేళ్లు పెట్టెను.

# 2 Chronicles 3

[1]Then Solomon began to build the house of the LORD at Jerusalem in mount Moriah, where the
Lord appeared unto David his father, in the place that David had prepared in the threshingfloor of
Ornan the Jebusite.

2And he began to build in the second day of the second month, in the fourth year of his reign.

3Now these are the things wherein Solomon was instructed for the building of the house of God. The length by cubits after the first measure was threescore cubits, and the breadth twenty cubits.

4And the porch that was in the front of the house, the length of it was according to the breadth of the house, twenty cubits, and the height was an hundred and twenty: and he overlaid it within with pure gold.

5And the greater house he cieled with fir tree, which he overlaid with fine gold, and set thereon palm trees and chains.

6And he garnished the house with precious stones for beauty: and the gold was gold of Parvaim.

7He overlaid also the house, the beams, the posts, and the walls thereof, and the doors thereof, with gold; and graved cherubims on the walls.

8And he made the most holy house, the length whereof was according to the breadth of the house, twenty cubits, and the breadth thereof twenty cubits: and he overlaid it with fine gold, amounting to six hundred talents.

9And the weight of the nails was fifty shekels of gold. And he overlaid the upper chambers with gold.

10And in the most holy house he made two cherubims of image work, and overlaid them with gold.

11And the wings of the cherubims were twenty cubits long: one wing of the one cherub was five cubits, reaching to the wall of the house: and the other wing was likewise five cubits, reaching to the wing of the other cherub.

12And one wing of the other cherub was five cubits, reaching to the wall of the house: and the other wing was five cubits also, joining to the wing of the other cherub.

13The wings of these cherubims spread themselves forth twenty cubits: and they stood on their feet, and their faces were inward.

14And he made the vail of blue, and purple, and crimson, and fine linen, and wrought cherubims thereon.

15Also he made before the house two pillars of thirty and five cubits high, and the chapiter that was on the top of each of them was five cubits.

16And he made chains, as in the oracle, and put them on the heads of the pillars; and made an hundred pomegranates, and put them on the chains.

17And he reared up the pillars before the temple, one on the right hand, and the other on the left; and called the name of that on the right hand Jachin, and the name of that on the left Boaz